


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 25-09-2025 | సంపుటి - 25 | సంచిక -133 | రూ : 4 | పేజీలు: 8


## సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు

- ఆర్టీసీలో ఎఐ వినియోగం
- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఎఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన



హైదరాబాద్: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచు కునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, మిగతా 2లో

## హెల్త్ కేర్ హబ్ గా హైదరాబాద్



- గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్
- హెచ్‌సీఏ హెల్త్‌కేర్'సంస్థ జిసిసి ప్రారంభం
- హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

2లో



## ఏపీకి ఉపరాష్ట్రపతి..

### ఘన స్వాగతం పలికిన సీఎం, గవర్నర్

- రెండు రోజుల పర్యటన కోసం విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి
- గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన గవర్నర్, సీఎం
- స్వాగతం పలికిన వారిలో మంత్రి నారా లోకేశ్
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన రాధాకృష్ణన్

2లో

## ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్
- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా

2లో



## ప్రధాని మోదీకి ఖలిస్థానీ ఉగ్రవాది బెదిరింపు..

### రంగంలోకి దిగిన ఎన్ఐఏ

- జెండా ఎగరేయకుండా మోదీని అడ్డుకుంటే రూ.11 కోట్ల రివార్డు ఇస్తామని ప్రకటన
- పన్నూన్, అతని సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్‌పై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ
- పాకిస్తాన్‌లోని లాహోర్ నుంచి భారత సార్వభౌమత్వానికి సవాల్



2లో





## మత్స్యకారుల సమస్యలను పరిష్కరిస్తా..

- ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి
- మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ
- అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

2లో

## తెలంగాణలో 30 వరకు వర్షాలు

### పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం



2లో

## టీజీఎస్ఆర్టీసీలో ఏఐ సేవలు

- ప్రయాణికుల రద్దీని బట్టి బస్సుల షెడ్యూల్
- సంస్థ కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం

2లో








2లో

## భగ్గుమన్న లద్దాఖ్.. రాష్ట్రహోదా కోసం ఆందోళనలు

- లెహ్ పట్టణంలో పోలీసుల కాల్పుల్లో నలుగురు పౌరుల మృతి
- నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర ఘర్షణలు
- బీజేపీ కార్యాలయం, పలు వాహనాలపై ఆందోళనకారుల దాడి
- అక్టోబర్ 6న కేంద్రంతో చర్చలు జరగనుండగా హింసాత్మక ఘటనలు

## జలదిగ్బంధంలోనే ఏడుపాయల వనదుర్గ ఆలయం

- భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి పోటెత్తిన వరద
- వనదుర్గ ఆనకట్ట నుంచి 59,805 క్యూసెక్కుల వరద ఉద్ధృతి
- రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు

2లో



# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యం

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

జగద్గిరిగుట్ట ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్ పురి కాలనీలలో సుమారు రూ. 50.00 లక్షల తో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతులను తీర్చడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు . గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలతో జగద్గిరిగుట్ట డివిజన్ లోని పలు



బస్తీలలో మౌలిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో కూడా జగద్గిరిగుట్ట డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనీ అన్నీ ప్రాంతాలలో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. దేవమ్మ బస్తీలో దాదాపురూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మూడు సీసీ రోడ్డు పనులకు, సంజయ్ పురి కాలనీలో నూతనంగా సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న నాలుగు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, కాలనీ వాసులు శ్రీనివాస్, అంజన్న, వీరా చారి, బసవేశ్వర, ప్రవీణ్ చారి, మహేందర్, నాగరాజు గౌడ్ , నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్, సెక్రటరీ శౌకత్, సలహాదారులు మల్లేష్ గౌడ్, సభ్యులు సీహెచ్. నర్సింహా గౌడ్, పి.వెంకటేశ్వర్లు, ప్రదీప్ గౌడ్, సిద్దు గౌడ్, అప్పల శ్రీను, వి.రాము, అరవింద్, బ్రహ్మానంద చారి, శశిధర్, సాజిద్, బండ మహేందర్, నాగరాజు, ప్రభాకర్, మైమూద్, విఘ్నేష్, సంతోష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## మండల రాము కు ఎమ్మెల్యే కోరం కనకయ్యవారి సతీమణి అయినా కోరం లక్ష్మి పరామర్శ

*** ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై ఎమ్మెల్యే ఆరా**



ప్రజాస్ఫూర్తి ఇల్లందు: ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, అనారోగ్యంతో ఆరోగ్య హస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా బుధవారం ఏమ్మెల్యే కోరం దంపతులు ఆసుపత్రికి వెళ్ళి వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న,ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య.వారి సతీమణి అయినా కోరం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డడానియల్, పులి సైదులు,ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, రామచంద్రు గారు, మండల గట్టేశం, ఆరిఫ్,గార్ల సొసైటి చైర్మెన్ నల్లపు దుర్గా ప్రసాద్,బండి ఆనంద్, తదితరులు పరామర్శించారు.

## వితంతు మహిళకు గ్యాస్ కనెక్షన్ అందజేసిన లయన్స్ క్లబ్



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సిహెచ్. వి. శివప్రసాద్ పాల్వంచలోని హమాలీ కాలనీకి చెందిన వితంతు మహిళ భద్రమ్మ కుటుంబానికి హెచ్‌పీ గ్యాస్ కనెక్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ బొక్క శ్రీనివాస్, జోనల్ చైర్‌పర్సన్ పల్లపు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పగడాల నగేష్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ పితాని సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్స్ ఎంజీఎఫ్ రాయల శాంతయ్య, ఎంజీఎఫ్ జి.బి.మోహన్, ఎంజీఎఫ్ లయన్ మండల రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, టి. శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు కి సన్మానం..



ప్రజా స్ఫూర్తి నల్లగొండ : అమెరికా ప్రయాణం ముగించుకొని తిరిగి ఇండియాకు వచ్చిన సందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా సంఘం జిల్లా అధ్యక్షుడు పారపల్లి నాగరాజును నల్గొండ రూరల్ రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆయన నివాసంలో డీలర్లు నాగరాజుకు శాలువాను కప్పి అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నల్గొండ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, రూరల్ రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసును ఛేదించిన కొత్తగూడెం 3టౌన్ పోలీసులు

**– అక్రమ సంబంధమే హత్యకు కారణం**
**– ఇద్దరు నిందితులు అరెస్టు: డీఎస్పీ రెహమాన్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అర్ధరాత్రి వేళ 'గూడెం' ప్రజలను ఉలిక్కిపడేలా చేసిన హత్యకేసును కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ రెహమాన్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 22వ తేదీన కొత్తగూడెం పట్టణం గణేష్ బస్తి ప్రాంతంలో నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్డ్ కార్మికుడు గుబ్బల రామ్మోహన్ రావు (58) 22వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో భోజనం చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు మారణాయుధాలతో లోనికి ప్రవేశించి రామ్మోహన్ రావుపై దాడి చేసినట్లు తెలిపారు. భయంతో బయటకు పరుగెత్తిన రామ్మోహన్ రావు పై నిందితులు దాడి చేసి పొడవైన సుత్తితో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై రామ్మోహన్‌రావు అక్కడికక్కడే మృతిచెందినట్లు చెప్పారు. వెంటనే నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. కేసు నమోదు చేసి, సంఘటన స్థలాన్ని పరిశీలించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,త్రీటౌన్ పోలీసులు విచారణ చేపట్టగా మృతుడు రామ్మోహన్ రావు 2019లో రామవరం ప్రాంతానికి చెందిన చలపతితో స్నేహం పెంచుకున్నాడని, తరచూ అతని ఇంటికి వెళ్ళే క్రమంలో, ఓ మహిళ తో అక్రమ సంబంధం ఏర్పడిందని వివరించారు. అప్పటికే ఆ మహిళతో రామవరంలో మటన్‌షాపు నిర్వహిస్తున్న మొహమ్మద్ షాహీర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉండేదని తెలిపారు. షాహీర్, తన స్నేహితుడైన రామవరం వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంతానికి చెందిన వాసంపల్లి వంశీతో కలిసి పథకం ప్రకారం రామ్మోహన్ రావును దారుణంగా హత్య చేసినట్లు డీఎస్పీ రెహమాన్ తెలిపారు. విచారణ అనంతరం నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.
విలేకరుల సమావేశంలో త్రీ టౌన్ సిఐ శివ ప్రసాద్, టూ టౌన్ సీఐ డి. ప్రతాప్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, సిబ్బందులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐకి మొక్కల బహుమతి

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రకృతి హరిత దీక్ష నిరంతరం మొక్కలు నాటడం, ప్రముఖులకు మొక్కలను బహుమతిగా అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలో బుధవారం కొత్తగూడెం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్‌కు మొక్కలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుతూ.. ప్రతి ఒక్కరు ఏదైనా శుభకార్యం నాడు మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తున్న కె.ఎన్. రాజశేఖర్ , ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ లను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టూరి సూర్వి



రాజశేఖర్, ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు, ప్రకృతి ప్రేమికుడు మాలోత్ బాలునాయక్ పాల్గొన్నారు.



## దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలి

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

జగద్గిరిగుట్ట ప్రజాస్ఫూర్తి : దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తిలోని వైష్ణవీ దుర్గా దేవాలయం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయం ముఖద్వారం ను బుధవారం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తో పాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖద్వారం అనేది దేవాలయానికి "ప్రవేశ ద్వారం" మాత్రమే కాదు, అది పవిత్రతకు, భక్తికి దారితీసే మార్గానికి సంకేతమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ శ్రీకాంతాచార్యులు, కమిటీ సభ్యులు కొలుకుల జైహింద్, రాఘవేంద్ర, సత్య రాజు, లలితా, అశ్విని, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, బాబు గౌడ్శశిధర్, ముంతాజ్, సాజిద్, బండ మహేందర్, మనోజ్, నర్సింగ్, , బ్రహ్మానంద చారి, ప్రభాకర్, నాగరాజు, ప్రభాకర్, మహమూద్, విఘ్నేష్, సంతోష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతు మహోత్సవం...

*** ఆదర్శ రైతు నాగభూషణంకు ఘన సన్మానం**



అందోలు, ప్రజాస్ఫూర్తి: వ్యవసాయంలో కొత్త పద్ధతులు, సాంకేతికతలను అవలంబించి అధిక దిగుబడులను సాధిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతులను ఘనంగా సన్మానిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆదర్శ రైతు మహోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బోధన్ లోని కమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్ సి ఓ ఐ చైర్మన్ డాక్టర్ జి. బాబురావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ అమరనాథ్ రావు, ప్రోగ్రాం చైర్మెన్ శివన్నారాయణలు ఆదర్శ రైతులను శాలువా, మెమొంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. జోగిపేట లయన్స్ క్లబ్ నుంచి ఎంపికైన అందోలు మండలం దానం పల్లికి చెందిన ఆదర్శ రైతు దేవ భక్తుని నాగభూషణంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శు బి. రవి శేఖర్ రెడ్డి, జి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి..

- **ప్రతియేటా గ్రామంలో దుర్గ నవరాత్రులు నిర్వహించడం సంతోషకరం...**
- **మాజీ ఉప సర్పంచ్ ఎం. కృష్ణ ముదిరాజ్...**
- **గాయత్రి అవతారంలో అమ్మవారి దర్శనం...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: దుర్గమాత ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఉండాలని మాజీ ఉప సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు మొరబోయిన కృష్ణ ముదిరాజ్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అందోలు మండల పరిధిలోని కన్ సాన్ పల్లి గ్రామంలోని దుర్గా భవాని మాత ఆలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రులను గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు..

***గాయిత్రి దేవి అవతారంలో అమ్మవారు...**

సకల వేద స్వరూపం గాయత్రి దేవి. అన్ని మంత్రాలకు మూల శక్తి అమ్మవారు మూడవ రోజు బుధవారం గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. చాకలి రవిలక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అభిషేకం, కుంకుమర్చన పూజలను పురోహితులు ఆనంద్ శర్మ దంపతుల చేతుల మీదుగా జరిపించారు. అమ్మవారికి కనకంబరం పచ్చ చీరతో అలంకరించి, కొబ్బరి అన్నం, పెసల్లు, పులిహోర ను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బతుకమ్మ సంబరాల ను జయప్రదం చేయండి

*** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దొడ్డ డానియల్**



ప్రజాస్ఫూర్తి ఇల్లందు : ఈనెల 25 వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే సింగరేణి క్యాంపు కార్యాలయం నందు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది, ఇట్టి బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ఇల్లందు పట్టణంలోని 24 వార్డుల నుంచి, ప్రతి వార్డు నుంచి 15 మంది మహిళలు బతుకమ్మలతో వచ్చే విధంగా, స్థానిక వార్డు కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ నేతలు ఎన్, యస్. యు.ఐ కమిటీ సభ్యులు,ఐ ఎన్ టి యు సి. నాయకులు యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చొరవ తీసుకొని, ఏమ్మెల్యే సింగరేణి క్యాంపు కార్యాలయమునకు బతుకమ్మలతో మహిళ నేతలు వచ్చే విధంగా తగిన చొరవ తీసుకోవాలని కోరుతున్నాము.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఆగ్రహం

*** 500 రూపాయల పెంపుతో మోసం చేసిన ప్రభుత్వం – జేఏసీ నాయకుల ఆరోపణలు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం మోసం చేసిందని, కేవలం రూ.500 పెంపుతో చేతులు దులుపుకుందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ నాయకులు మల్లెల రామనాదం, భూక్య రమేష్ (సీఐటీయూ) తీవ్రంగా విమర్శించారు. లాభాల బోనస్ పేరుతో ప్రతి కార్మికుడికి కనీసం రూ.20,000 ఇవ్వాల్సి ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ హక్కును హరించిందని పేర్కొన్నారు. 26వ తేదీన కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రకటించింది. "కాంట్రాక్ట్ కార్మికుల రక్తంతో, చెమటతో వచ్చిన లాభాలు 6395 కోట్ల రూపాయలు. కానీ ప్రభుత్వం మాత్రం 36 వేల మంది కార్మికులకు న్యాయం చేయడం లేదు. గతంలో వేతనాల పెంపు హామీ ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక్క మాట కూడా మాట్లాడకుండా



మౌనం వహించారు" అని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై సముచితమైన లాభాల వాటా, వేతనాల పెంపు తక్షణం అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికీ, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకూ ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# గణేష్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టాం

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి: గణేష్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మౌలిక వసతులు కల్పించామని బిఆర్ఎస్ ఎల్పీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్అన్నారు.కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్ లైన్ సామర్థ్యం పెంపు, చౌరస్తాలలో హై మాక్స్ వీధి దీపాల ఏర్పాటు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల మార్పు, నాలాలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. గత 12 ఏళ్ల కాలంలో, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలని, కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్, మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహా, ఈఈ లక్ష్మీ గణేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, వివిధ విభాగాల అధికారులు, గణేష్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శరత్ కుమార్ గౌడ్, అడ్వైజర్స్ వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్ గుప్తా, బాలకృష్ణ, కుమార స్వామి, సంజీవ రెడ్డి, రాజేందర్, సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి, ప్రవీణ్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ సోమేష్ పటేల్, రామకృష్ణ పటేల్, శ్యామ్ సుందర్ రావు, నరసింహులు, అశోక్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, కోశాధికారి బండారి శ్రీనివాస్ పటేల్, నాగ రమ్య, జాయింట్ సెక్రటరీ యుగంధర్ గౌడ్, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ లతో ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు బాపు నరసింహ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో నాగాసీతారాములు పూజలు

* **అమ్మ దయతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి**
* **టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**



ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల శ్రీనగర్ కాలనీ మండపంలో కొలువుదీరిన దుర్గామాతను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దర్శించుకున్నారు . ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు . అనంతరం నాగాసీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో , అష్టఐశ్వార్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు . అనంతరం నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈకార్యక్రమంలో ఓబిసి పట్టణ అధ్యక్షులు అమడగాని.జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బల. వెంకట్ యాదవ్,మైనారిటీ టౌన్ సెక్రెటరీ ఖాదర్ భాయ్,యువజన నాయకులు బన్ను,రాజగోపాల్ స్థానిక కమిటీ నిర్వాహకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: స్థానిక ఇల్లందు 14వ నెంబర్ బస్తి వాస్తవ్యులు శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవ రాత్రుల మహోత్సవముల భాగంగా మొట్టమొదటిసారి అమ్మవారి విగ్రహానికి ఘనంగా ప్రతిష్టించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడవ రోజు అమ్మ వారు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనమిచ్చారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ దుర్గ భవాని యూత్ కమిటీ వారు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల తిరుపతిరావు, కేశవ్లాల్, బాణాల శ్రీనివాస్, వాసుదేవ్, బాల ప్రసాద్,నాగేందర్, కిషోరిలాల్, కళ్యాణ్, కార్తీక్, రాకేష్, పృథ్వీరాజ్, రామ్ నివాస్, నిషాల్ పాసి. తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యం పక్కదారి

అమరావతి: పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కైకలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## రూ.100 కొట్టు.. గిఫ్ట్ పట్టు..

* **బహుమతి రెండు చీరలు**




అందోలు, ప్రజాస్ఫూర్తి : దసరా పండగ అనగానే తెలంగాణలో కొత్త బట్టలు, బంధువులకు సుక్కముక్కతో మర్యాద చేస్తుండడం చూస్తుంటాం. అంతేకాకుండా అనేక వస్తువులపై డిస్కౌంట్ల పేరుతో కరపత్రాలు కొట్టించి కస్టమర్లను ఆకర్షించడం షో రూమ్లలో తరచుగా కనబడుతుంటాయి. కానీ సంగారెడ్డి జిల్లా అందోలు మండలం కన్ సాన్ పల్లి గ్రామం లోని దుర్గా భవాని దేవాలయం వద్ద దసరా పండుగను పురస్కరించుకొని దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారం రోజుల ముందే అదృష్టం ఎవరికి దక్కునో అనే తరహాలో సోషల్ మీడియాలో ఆఫర్ల బ్రోచర్ వైరల్‌గా మారింది.

* **రూ. 100 కొట్టు... గిఫ్ట్ పట్టు..**

అదృష్టం ఎవరికి దక్కునో అన్నట్లు గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది .రూ.100 రూపాయల టోకెన్ కొనుగోలు చేసిన వారికి అక్టోబర్ 3 న అమ్మవారి ఊరేగింపు రోజున లక్కీ డ్రా తీసి విజేతకు బహుమతిని అందజేయనున్నారు. లక్కీ డ్రాలో బహుమతిగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి అలంకరించిన రెండు చీరలను బహుమతిగా అందజేయనున్నారు. అయితే ఇదంతా పండగపూట ఉత్సాహంగా గడిపేందుకేనని, అంతేకాకుండా దుర్గాదేవి అనుగ్రహం వల్ల అదృష్టం ఎవరికి దక్కుతుందోనని దుర్గా కమిటీ సభ్యులు తెలిపారు



## ఇంద్రకీలాద్రిపై ప్రొటోకాల్ దర్శనం వేళలు మార్పు

అమరావతి: దసరా ఉత్సవాల నేపథ్యంలో విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనార్థం ప్రొటోకాల్ పరిధిలోకి వచ్చే వారి దర్శన వేళలను గురువారం నుంచి కుదిస్తూ ఆలయ ఈవో శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. పండగ నేపథ్యంలో సాధారణ భక్తులకు దర్శనం అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఈవో వెల్లడించారు. ప్రస్తుతం ప్రతి రోజూ ఉదయం 7 నుంచి 9 వరకు, సాయంత్రం 3 నుంచి 5 వరకు ప్రొటోకాల్ దర్శనం ఉంటుంది. గురువారం నుంచి ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు, సాయంత్రం 8 గంటల నుంచి 9 గంటల వరకు ప్రొటోకాల్ పరిధి లోకి వచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వ్యవస్థల వారికి అమ్మవారి దర్శనం కల్పించనున్నట్లు ఈవో తెలిపారు.

## ఏపీలోని 100 పుణ్యక్షేత్రాల్లో టెంట్ సీటీల ఏర్పాటు: మంత్రి



అమరావతి: రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు పర్యాటకశాఖ మంత్రి కందుల దర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో కారవాన్ టూరిజంను అభివృద్ధి చేసేందుకు, పురాతన కట్టడాల వద్ద పర్యాటకుల విడిది కోసం హోం స్టే పాలసీలను త్వరలో తీసుకొస్తామని తెలిపారు. 100 పుణ్యక్షేత్రాల్లో టెంట్ సిటీలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పర్యాటకశాఖ పరిధిలోని ప్రాజెక్టులపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి దుర్గేశ్ సమాధానం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. వైకాపా హయాంలో కేంద్రం నుంచి రూ.54 కోట్లతో కేవలం ఒక పాజెక్టు మాత్రమే తెచ్చారన్న మంత్రి.. కూటమి ప్రభుత్వం వచ్చాక కేంద్రం నుంచి రూ.441 కోట్ల విలువైన 8 ప్రాజెక్టులు తెచ్చామన్నారు. 15 నెలల్లో రూ.10,644 కోట్ల పెట్టుబడుల కోసం 103 సంస్థలతో ఎంవోయూలు చేసుకున్నామన్నారు. కేంద్రం నుంచి రూ.441 కోట్ల నిధులతో అఖండ గోదావరిపై హ్యావలాక్ బ్రిడ్జ్ వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్న మంత్రి.. పర్యాటకం కోసం హోటళ్లలో ఐదేళ్లలో 50 వేల రూమ్‌లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 201924 మధ్యలో టూరిజం ప్రాజెక్టుల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని.. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## అమరావతిలో వైకాపా కుట్రలతో జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం

**: మంత్రి నారాయణ**



అమరావతి: రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ''అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్ 2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటాం.'' అని నారాయణ తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పెద్ద శేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి తిరుమల మాడవీధుల్లో విహరించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ దంపతులు, సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ పెద్ద శేష వాహన సేవలో పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసింది: కేటీఆర్

హైదరాబాద్: గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ..



అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.

## సామాజిక తెలంగాణ కోసం
## కలిసి పని చేద్దాం: కవిత

హైదరాబాద్: రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పనిచేసి విజయం సాధించామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం పని చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ''ఆత్మ గౌరవంతో కూడిన తెలంగాణ కోసం పనిచేద్దాం. పునరేకీకరణ కోసం కలిసి పోరాటం చేయాలి. రాష్ట్రంలో పేదల వైపు ఉండి పోరాడుతాం. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన వారిని ఆహ్వానిస్తున్నా. జాగృతిలో ఇప్పటికే ఉన్న నాయకత్వంతో పాటు.. చేరుతున్న కొత్త వారికి సముచిత స్థానం కల్పిస్తాం. కుత్బుల్లాపూర్‌లో హైడ్రా బాధితులైన పేదల పక్షాన పోరాటం



చేస్తాం. భవిష్యత్తులోనూ పేద ప్రజల కోసం పోరాటాలు కొనసాగిస్తాం'' అని కవిత తెలిపారు.

## 71మంది మావోయిస్టుల లొంగుబాటు..30మందిపై రూ.64లక్షల రివార్డు

ఖమ్మం (చర్ల): ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం 71 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ వద్ద లొంగిపోయిన మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం ముమ్మరం చేస్తుండడంతో లొంగిపోవడం తప్ప వారికి మరో మార్గం లేదన్నారు. వీరంతా గతంలో అనేక విధ్వంసక సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు బస్తర్ ఐజీ



తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని స్థానిక అధికారులు పేర్కొన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే తమ ఉద్దేశమని.. జనజీవన స్రవంతిలో కలిసే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టుల వైపు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు.

## రేవంత్‌రెడ్డికి తెలంగాణ కంటే.. పొరుగు రాష్ట్ర ప్రయోజనాలే ఎక్కువా? : హరీశ్‌రావు



హైదరాబాద్: కాంగ్రెస్ తీరు.. హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటాపై సీఎం రేవంత్‌రెడ్డిది ఒక మాట.. మంత్రి ఉత్తమ్‌ది మరో మాట అని ఎద్దేవా చేశారు. ''అవగాహన లేని సీఎం, నీళ్ల మంత్రి ఉండటం మన దౌర్భాగ్యం. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది భారత రాష్ట్ర సమితి.. ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఏపీ సీఎం చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న ఆల్మట్టి ఎత్తు పెంపుపైనా మౌనం వహిస్తున్నారు. రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రయోజనాల కంటే, పొరుగు రాష్ట్ర ప్రయోజనాలే ఎక్కువా?'' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏ అంశాల ఆధారంగా పిటిషన్ వేశారని ప్రశ్నించింది. పిటిషనర్ అర్హతపై నిలదీసింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏదైనా కాపీ ఇచ్చిందా అని ప్రశ్నించింది. పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా ఎలా పిటిషన్ వేస్తారని అడిగింది. మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమంటూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలైంది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రిజర్వేషన్లు కల్పించి ఆ మేరకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా



మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు పిటిషన్ దాఖలు చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనతోపాటు అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్లు పేర్కొన్నారు. తద్వారా ఎన్నికల ప్రక్రియను, స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రిజర్వేషన్లు 50 శాతం దాటుతాయని ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అందువల్ల పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. పిటిషన్లను కొట్టివేసింది.

## బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదు: శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి ఢిల్లీ పెద్దలను సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ అడగలేదని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు మొదట చట్ట సవరణ అన్నారని.. తర్వాత ఆర్డినెన్స్.. ఇప్పుడు జీవో అంటున్నారన్నారు. బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు అడగకపోయినా.. కాంగ్రెస్ పార్టీయే హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుపై ఆ పార్టీ మోసం చేస్తోందని దుయ్యబట్టారు. ''ఈ అంశం విద్య, ఉద్యోగాల్లో లక్షల మంది జీవితాలతో ముడిపడి ఉంది. జీవో



ఇచ్చి కేవలం రాజకీయ పదవులకే సరిపెడితే ఊరుకునేది లేదు. రాజకీయ పదవుల్లోనూ బీసీలకు పూర్తి న్యాయం చేయలేదు. బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నాలు చేశారు. కానీ.. ఎవరినీ అడగలేదు. విజయోత్సవ సభ పెడుతున్నామని ఎందుకు వెనక్కి తగ్గారు?'' అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

## గ్రూప్-1 అంశంలో టీజీపీఎస్సీకి ఊరట..
## సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే



హైదరాబాద్: గ్రూప్1 అంశంలో టీజీపీఎస్సీ హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేసింది. గ్రూప్1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ''తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు'' అని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్1 ర్యాంకర్లకు ఊరట లభించింది.



## బెట్టింగ్ యాప్స్ కేసు.. మూడు రాష్ట్రాల్లో తెలంగాణ సీఐడీ సోదాలు

హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ కేసులో తెలంగాణ సీఐడీ కీలక ఆపరేషన్ చేపట్టింది. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లోని ఆరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి 8 మందిని అరెస్టు చేసింది. వీరంతా 6 బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తాజ్ 007, ఫెయిర్‌ప్లే లైవ్, ఆంధ్ర 365, వీఎల్ బుక్, తెలుగు 365, యస్ 365 బెట్టింగ్ యాప్‌లను ఈ ముఠా నిర్వహిస్తోంది.

## సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బతుకమ్మ వేడుక.. టార్గెట్ గిన్నిస్ రికార్డ్

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 29న నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. అలాగే.. 26న సీఎంతో బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని.. విజయవంతానికి సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవం గిన్నిస్ బుక్ రికార్డ్‌లో నమోదయ్యే అవకాశం ఉన్నందున ఆ స్థాయిలో ఏర్పాట్లు ఉండాలన్నారు. అంబర్‌పేట్‌లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మకుంటను సీఎం ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతారని చెప్పారు. జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీలకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు.



# ఎన్నికల వేళ.. బిహార్‌కు కేంద్రం వరాల జల్లు

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య (పీజీ, యూజీ) సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్ రాజ్‌గిర్‌తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్‌అరెరాజ్ బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నాబెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

**5వేల పీజీ మెడికల్ సీట్లు..**

దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 202829 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది.



# శివపూజకు చివురించిన 'స్విట్జర్లాండ్' మువ్వ

వైశాలి: స్విట్జర్లాండ్‌కు చెందిన సుసి బ్రాస్ (22) అనే యువతి రెండేళ్ల క్రితం భారత్‌కు వచ్చింది. డ్యాన్స్, నటనలో తనకున్న నైపుణ్యాలతో థియేటర్, సినిమా రంగంలో ప్రతిభ చాటాలనుకుంది. ఓ ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత ఆమె జీవితం మారిపోయింది. ఆధ్యాత్మికతవైపు అడుగులు వేసిన ఆ విదేశీ యువతి.. శివ భక్తురాలిగా మారింది. బిహార్‌లోని వైశాలిలో ప్రస్తుతం నివాసముంటోంది. స్విట్జర్లాండ్ నుంచి వచ్చిన సుసి.. వైశాలి సోన్‌పుర్‌లో ఉన్న శోభా సామ్రాట్ థియేటర్‌లో కళాకారిణిగా పనిచేసింది. కొన్ని రోజుల తర్వాత అనారోగ్య కారణాలతో ఉద్యోగానికి దూరమైంది. ఈ క్రమంలోనే ఓసారి స్థానికంగా ఉన్న బాబా హరిహర్నాథ్ ఆలయాన్ని సందర్శించింది. అక్కడి ఆధ్యాత్మిక వాతావరణానికి ఆకర్షితురాలైంది. మెడకు తులసిమాల ధరించి.. ఓం నమఃశివాయ జపించడం మొదలుపెట్టింది. అంతేకాదు క్రమంగా మాంసాహారాన్ని త్యజించింది. ఆలయానికి సమీపంలోనే ఓ గదిలో అద్దెకు ఉంటూ.. గంగా, గండక్ నదుల తీరాలను అస్వాదిస్తోంది. ఇక్కడ ఏదో తెలియని శక్తి ఉందంటున్న ఆమె.. తనకు ఏ సమస్య వచ్చినా భగవంతుడికి విన్నవించుకొంటే పరిష్కారం లభిస్తోందని చెబుతోంది. సుసి తండ్రి కృష్ణ పాండే దిల్లీకి చెందినవాడు. 25ఏళ్ల క్రితం స్విట్జర్లాండ్‌కు వెళ్లిన ఆయన.. అక్కడే సుసి తల్లిని వివాహం చేసుకున్నాడు. అయితే, 2011లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోవడంతో సుసి ఒంటరైందని తెలిసింది. ఇటీవల భారత్‌కు వచ్చిన ఆమె.. ఇక్కడి సంప్రదాయాలను అలవర్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. సినిమాలో నటించాలనేది తన లక్ష్యం అయినప్పటికీ.. ప్రస్తుతానికి భక్తికే తన ప్రాధాన్యం అని, ఎంతో ప్రశాంతతను ఇస్తోందని తెలిపింది.

# సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం పొడిగింపు

భారత్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. వచ్చే ఏడాది మే 30 వరకు ఆయన సర్వీసును పొడిగిస్తున్నట్లు పేర్కొంది. సీడీఎస్ హోదాలో.. దేశ మిలిటరీ వ్యవహారాల కార్యదర్శిగానూ ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. సెప్టెంబర్ 30తో సీడీఎస్‌గా అనిల్ చౌహాన్ సర్వీసు ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్తరాఖండ్‌లో 1961 మే 18న జన్మించిన అనిల్ చౌహాన్.. మహారాష్ట్రలోని ఖడక్వాస్లాలో ఉన్న జాతీయ డిఫెన్స్ అకాడమీ, దేహ్రాదూన్‌లోని భారత మిలిటరీ అకాడమీల్లో విద్యనభ్యసించారు. 1981లో సైన్యంలోని 11 గోర్ఖా రైఫిల్స్‌లో చేరడంతో సర్వీసు ప్రారంభమైంది. దాదాపు తన



40 ఏళ్ల కెరీర్‌లో అనేక హోదాల్లో పనిచేశారు. ఈస్టర్న్ ఆర్మీ కమాండ్ చీఫ్‌గా 2021 మే నెలలో పదవీ విరమణ చేశారు. 'ఆఫ్టర్‌మాథ్ ఆఫ్ ఎ న్యూక్లియర్ అటాక్' పేరుతో చౌహాన్ రాసిన పుస్తకం 2010లో ప్రచురితమైంది. 11 గోర్ఖా రైఫిల్స్ రెజిమెంటల్ సెంటర్ చరిత్ర కూడా ఆయన రాశారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతదేశంలో తిరుగుబాటు కార్యకలాపాలను నిరోధించడంలో అనిల్ చౌహాన్‌కు విస్తృతమైన అనుభవం ఉంది. ఈస్టర్న్ కమాండ్‌లో దీర్ఘకాలంపాటు సేవలందించిన ఆయనకు చైనా వ్యవహారాల నిపుణుడిగా పేరుంది.

# కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా.. తోసిపుచ్చిన న్యాయస్థానం

దిగ్గజ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన సోషల్ మీడియా సంస్థ 'ఎక్స్'కు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది . సమాచారాన్ని బ్లాక్ చేయాలని ప్రభుత్వ అధికారులు ఉత్తర్వులు ఇచ్చే అధికారాన్ని 'ఎక్స్' కోర్టులో సవాలు చేసింది. ఆ పిటిషన్‌ను తాజాగా ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారత్‌లో ఎలాంటి నియంత్రణలేకుండా సోషల్ మీడియా సంస్థలు కార్యకలాపాలు నిర్వహించడానికి అనుమతి ఉండదని స్పష్టంచేసింది. అమెరికా న్యాయ తార్కికతను ఇక్కడకు తీసుకురావొద్దని హెచ్చరించింది. ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ కేంద్రప్రభుత్వంపై కొన్నినెలల క్రితం దావా వేసింది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(b)ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. ఐటీ చట్టం ప్రకారం.. బ్లాక్ చేసిన కంటెంట్‌ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని, సెక్షన్ 69Aని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇరు



పక్షాల వాదనలు విన్న తర్వాత కోర్టు తీర్పు వెలువడింది.

## CBSE పది, 12 పరీక్షల తేదీలొచ్చేశాయ్..

# టెన్త్ పరీక్షలు ఇక రెండుసార్లు

దిల్లీ: వచ్చే ఏడాది జరగనున్న పది, 12వ తరగతి బోర్డు పరీక్షలకు సీబీఎస్ఈ డేట్ షీట్‌లను విడుదల చేసింది. ఈ పరీక్షలు ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించింది. ఈ మేరకు తాత్కాలిక డేట్ షీట్‌లను విడుదల చేసింది. 2026 నుంచి పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు నిర్వహిస్తామని గతంలోనే ప్రకటించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) అందుకనుగుణంగానే తాత్కాలిక డేట్‌షీట్‌లను రూపొందించింది. పదో తరగతి పరీక్షలను తొలి విడతలో ఫిబ్రవరి 17 నుంచి మార్చి 6 వరకు; రెండో ఎడిషన్ మే 15 నుంచి జూన్ 1వరకు నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ కంట్రోలర్ (ఎగ్జామ్స్) సన్యం భరద్వాజ్ వెల్లడించారు. మరోవైపు, సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 17న ప్రారంభమై ఏప్రిల్ 9 వరకు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సబ్జెక్టు పరీక్ష అనంతరం దాదాపు పది రోజుల తర్వాత సమాధాన పత్రాల మూల్యాంకనం ప్రారంభమై.. 12 రోజుల్లో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఉదా: 12వ తరగతి ఫిజిక్స్ పరీక్ష ఫిబ్రవరి 20న జరిగితే.. మార్చి 3న మూల్యాంకనం ప్రారంభమై.. మార్చి 15 నాటితో ముగిసే అవకాశం ఉంటుందన్నారు. అయితే, ఈ పరీక్షల డేట్‌షీట్స్ తాత్కాలిమైనవేనని సీబీఎస్ఈ తెలిపింది. విద్యార్థులకు సంబంధించి ఆయా పాఠశాలలు పంపించిన తుది నివేదికల ఆధారంగా ఫైనల్ డేట్‌షీట్‌లను ప్రకటించనున్నట్లు స్పష్టం చేసింది. ఈసారి దాదాపు 45లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని సీబీఎస్ఈ భావిస్తోంది.

# సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి జైశంకర్



ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకేసరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళనకలిగిస్తున్నసమయంలోమనంసమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ స్థాయిలో ఆందోళనలు, ప్రమాదాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు బహుపాక్షికత వైపు చూడడం సహజమేనని అన్నారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా నిరాశాజనకంగా కనిపిస్తోందని, బహుపాక్షికత అనే భావనపై దాడులు, అంతర్జాతీయ సంస్థలు అసమర్థంగా మారడం లేదా వనరుల కొరతను ఎదుర్కోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయన్నారు. సంస్కరణల ఆలస్యంతో మూల్యం చెల్లించడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వ్యవస్థలో తగిన ప్రాధాన్యం కోసం గ్లోబల్ సౌత్ దేశాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛాయుత ఆర్థిక పద్ధతులను అనుసరించడంతోపాటు దక్షిణాది వాణిజ్యాన్ని పెంచుకోవడం, సాంకేతిక సహకారం అందించుకోవడం వంటివి ఎంతో ముఖ్యమని జైశంకర్ స్పష్టం చేశారు.

# సోనమ్ వాంగ్‌చుక్ ప్రకటనలతోనే లేహ్‌లో అల్లర్లు : హోంశాఖ ప్రకటన




దిల్లీ: లద్దాఖ్‌లో చోటు చేసుకున్న అల్లర్లపై కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రకటనలతోనే లేహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయని పేర్కొంది. సాయంత్రానికి పరిస్థితులు అదుపులోకి వచ్చాయని తెలిపింది. రెచ్చగొట్టే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ఎవరూ షేర్ చేయొద్దని హెచ్చరించింది. లద్దాఖ్ ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించింది. రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని హోంశాఖ తన ప్రకటనలో పేర్కొంది.

# అతడికి శిక్ష అమలు చేయలేదా? కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో బల్వంత్ సింగ్ రాజోనా మరణశిక్షను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తన క్షమాభిక్ష పిటిషన్‌పై నిర్ణయంలో జాప్యం కారణంగా మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చాలని రాజోనా చేసిన విజ్ఞప్తిపై సుప్రీం కోర్టు బుధవారం విచారణ చేపట్టింది. దాదాపు 29 ఏళ్లుగా జైల్లో ఉన్న రాజోనా తీవ్రమైన నేరం చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎందుకు అతడికి ఉరిశిక్ష అమలు చేయలేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇప్పటి వరకు క్షమాభిక్ష పిటిషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని..అసలు ఈ కేసులో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదని రాజోనా తరఫు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం తాము ఉరిశిక్షను నిలిపివేయనప్పటికీ.. బల్వంత్ సింగ్ రాజోనాను ఉరి తీయకపోవడానికి బాధ్యులు ఎవరని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ విషయం చాలా సున్నితమైనది అయినందువల్ల



క్షమాభిక్ష పరిశీలనలో ఉందని కేంద్రం న్యాయస్థానానికి తెలియజేసింది. దీంతో కేసును అక్టోబర్ 15కి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తో పాటు మరో 16 మంది మరణించారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. దీంతో 29 ఏళ్లుగా రాజోనా జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ 2012లో రాజోనా కేంద్రాన్ని ఆశ్రయించాడు. అప్పటినుంచి అతడి పిటిషన్ పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలోనే తన మరణశిక్షను జీవితఖైదుకు తగ్గించాలని కోరుతూ 2020లో రాజోనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. మరణశిక్షను జీవితఖైదుగా మార్చలేమని 2023లో తేల్చిచెప్పింది. అయితే, అతడి క్షమాభిక్ష పిటిషన్ (Mercy Plea)పై నిర్ణయం తీసుకోవాలని గతేడాది కేంద్ర హోంశాఖను ఆదేశించినప్పటికీ ఆ విషయంపై ఇప్పటి వరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

# స్టాక్ మార్కెట్‌లో నష్టాల పరంపర..

## సెన్సెక్స్ 386 పాయింట్లు డౌన్..!



**ముంబై:** దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వరుస నష్టాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం సైతం సూచీలు పతనమయ్యాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,917.65 నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు మరింత పతనయ్యాయి. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నా.. చివరకు మళ్లీ దిగజారాయి. ఇంట్రాడేలో 81,607.84 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. 82,045.47 పాయింట్ల గరిష్టానికి చేరింది. చివరకు 386.47 పాయింట్లు తగ్గి 81,715.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 112.60 పాయింట్లు తగ్గి 25,056.90 వద్ద స్థిరపడింది. దాదాపు 1,535 షేర్లు లాభపడగా.. 2,445 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 0.9శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5శాతం తగ్గాయి.

నిఫ్టీలో టాటా మోటార్స్, విప్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్, హీరో మోటోకార్ప్ భారీగా నష్టపోయాయి. హెచ్‌యూఎల్, నెస్లే, ఎన్‌టీపీసీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ లాభాల్లో ముగిశాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు ఆటో, ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ 0.5 నుంచి 2శాతం వరకు నష్టపోయాయి. 'మోర్ఫీ రిచర్డ్స్' బ్రాండ్‌ను కొనుగోలు చేయడంతో బజాజ్ ఎలక్ట్రికల్స్ షేర్లు లాభపడ్డాయి. టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్ప్, ఇండియన్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అసహి ఇండియా, కెనరా బ్యాంక్, ఆధార్ హౌసింగ్, మారుతి సుజుకి, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, ముత్తూట్ ఫైనాన్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టాటా స్టీల్ సహా 170కి పైగా స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి.

# ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్..

## 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినేట్ ఆమోదం..!



**న్యూఢిల్లీ:** ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది.

అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

# రూ.12వేల కోట్లతో ఫోన్‌పే మెగా ఐపీఓ..!




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే మెగా ఐపీఓ కోసం చర్యలు మొదలుపెట్టింది. దానిద్వారా రూ.12వేల కోట్ల మొత్తాన్ని సమీకరించేందుకు సెబీ వద్ద డ్రాఫ్ట్ పేపర్లు దాఖలు చేసినట్లు ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. దేశీయ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయ్యేందుకు వాల్‌మార్ట్‌కు చెందిన ఈ డిజిటల్ చెల్లింపుల సంస్థ.. విశ్వసనీయమైన ప్రీ-ఫైలింగ్ రూట్‌లో ఐపీఓ కోసం దాఖలు చేసినట్లు సమాచారం. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించాలని చూస్తోంది.

వాటాదారులైన వాల్‌మార్ట్, టైగర్ గ్లోబల్, మైక్రోసాఫ్ట్ ఈ ఆఫర్ ఫర్ సేల్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. పదిశాతం వాటాను దీనికింద విక్రయానికి పెట్టనున్నట్లు సమాచారం. 2015 డిసెంబర్‌లో సమీర్ నిగమ్, రాహుల్ చారి, బర్జిన్ ఇంజినీర్ ఫోన్‌పేను ప్రారంభించారు. 2016లో ఇది లైవ్‌లోకి వచ్చింది. ఈ పదేళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకొని.. 'భారతీయ స్టాక్ మార్కెట్లలో ఫోన్‌పేను నమోదు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం' అని ఈ ఏడాది ప్రారంభంలో ఫోన్‌పే వెల్లడించింది.

### దుమ్మురేపాయ్

ఫోన్‌పే పోటీ సంస్థలు అయిన పేటీఎం, మొబిక్విక్ ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయి. పేటీఎం ఒక్కో షేరును ఐపీఓలో రూ.2,150 ధరకు జారీ చేయగా.. మొబిక్విక్ షేరు రూ.279 వద్ద ఇష్యూకు వచ్చిన సంగతి తెలిసిందే.



# 'ఫిట్‌గా లేను.. టెస్టుల నుంచి బ్రేక్ కావాలి'..

## బీసీసీఐకి అయ్యర్ లేఖ..!

న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో తన మార్క్ కెప్టెన్సీతో రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ టీ20ల్లో, టెస్టుల్లో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అక్టోబర్ నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌తో అతడు జట్టులోకి వస్తాడని అభిమానులు ఆశించారు. కానీ, అనూహ్యంగా అయ్యర్ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తనకు కొంచెం బ్రేక్ కావాలని బీసీసీఐకి లేఖ రాశాడు. ఆస్ట్రేలియా ఏ జట్టుతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌ల కోసం భారత ఏ జట్టుకు అయ్యర్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడి నేతృత్వంలో బరిలోకి దిగిన టీమిండియా మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. రెండో మ్యాచ్‌లో ఆసీస్‌ను కంగారెత్తించాలనుకున్న భారత జట్టుకు అయ్యర్ షాకిచ్చాడు. తనకు కొన్ని రోజులు టెస్టు క్రికెట్ నుంచి విశ్రాంతి కావాలని బీసీసీఐకి లేఖ రాశాడు. అతడి అభ్యర్థనకు బోర్డు ఆమోదం తెలిపింది. దాంతో.. వైస్ కెప్టెన్ ధ్రువ్ జురెల్ జట్టును నడిపిస్తున్నాడు. అయితే.. ఫిట్‌నెస్ సమస్యలతోనే అయ్యర్ బ్రేక్ తీసుకోవాలని భావించినట్టు సమాచారం. ఫిజియోతో మాట్లాడి ఈమధ్యే ముగిసిన దులీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్‌కు ఆడిన అయ్యర్ అసౌకర్యంగా కనిపించాడు. ఆపై ఆస్ట్రేలియా 'ఏ' జట్టుతో మ్యాచ్‌లోనూ అతడు పెద్దగా రాణించలేదు. మ్యాచ్ అనంతరం ఫిజియోతో మాట్లాడిన అతడు ఫిట్‌నెస్ మెరుగుపరచుకుకొని మళ్లీ టెస్టులు ఆడాలని నిర్ణయించుకున్నాడు. 'అయ్యర్ బ్రేక్ కావాలని మాత్రమే అడిగాడు. ఫిట్‌నెస్‌పై దృష్టి సారించిన తర్వాత అతడు సుదీర్ఘ ఫార్మాట్‌లో అడుగుపెడుతాడు. అప్పుడు అయ్యర్ టెక్నికల్‌గానూ మరింత బలంగా ఉంటాడు' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఫిట్‌గా లేని అయ్యర్ త్వరలో ప్రారంభం కానున్న విండీస్ సిరీస్‌తో పాటు రంజీ ట్రోఫీకి దూరం కానున్నాడు. ఇప్పటివరకూ ఈ సొగసరి బ్యాటర్ 14 టెస్టులు, ముంబై తరఫున 70 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. రెండేళ్ల క్రితం వెన్ను గాయం నుంచి కోలుకుని వన్డే జట్టులోకి వచ్చిన అయ్యర్.. వన్డే వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో చెలరేగి ఆడాడు. దాంతో.. నాలుగో స్థానంలో అతడికి ఢోకా లేదని అనుకున్నారంతా. కానీ, ఫామ్‌లో ఉన్నప్పటికీ జట్టు కూర్పు దృష్ట్యా అతడికి ఆసియా కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. దాంతో.. సెలెక్టర్లపై తీవ్రంగా విమర్శలు రావడంతో అయ్యర్‌కు భారత 'ఏ' జట్టు కెప్టెన్సీ అప్పగించారు.

# ఆస్ట్రేలియాపై వైభవ్ విధ్వంసం..

## అత్యధిక సిక్సర్లతో 'ఆల్‌టైమ్ రికార్డు'

**సిడ్నీ:** ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయంగానూ అదరగొడుతున్నాడు. అండర్ -19 విభాగంలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ మరో రికార్డు బద్ధలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యూత్ వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ బాదిన వైభవ్.. అత్యధిక సిక్సర్లతో మరో ఫీట్ సాధించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు.

ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్టయిల్లో విధ్వంస రచన చేస్తున్నాడు 14 ఏళ్ల వైభవ్. ఐపీఎల్ 18వ సీజన్ ఫామ్ కొనసాగిస్తూ .. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు మ్యాచుల్లో 40 ప్లస్ స్కోర్‌తో మెరిశాడు. ఈసారి అతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడు.

తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాదు యూత్ వన్డేల్లో 41 సిక్సర్లతో ఉన్ముక్త్ చంద్ నెలకొల్పిన ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. ఉన్ముక్త్ 21 ఇన్నింగ్స్‌ల్లో 38 సిక్సర్లు బాదితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 41 సిక్సర్లు కొట్టాడు. ఆకాశమే హద్దుగా విరుచుకుపడిన ఈ యంగ్ గన్ 70



రన్స్ కొట్టడంతో ప్రత్యర్థికి భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

### 35 బంతుల్లోనే వంద

పన్నెండేళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది.

తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం.

## అమెరికా క్రికెట్ సభ్యత్వంపై

# సస్పెన్షన్ విధించిన ఐసీసీ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్‌ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు



తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్లు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ బోర్డు చెప్పింది.

# మ్యాచ్‌ను ఆపే హక్కు పాక్‌కు లేదు..

## పీసీబీపై చర్యలు తీసుకోవాలన్న సునీల్ గవాస్కర్..!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య చెలరేగిన షేక్ హ్యాండ్ వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు పాకిస్తాన్‌తో జరిగిన రెండు మ్యాచుల్లోనూ కరచాలనం చేసేందుకు నిరాకరించింది. గ్రూప్ దశ మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయితే, ఈ డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. తాజాగా భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఈ విషయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాక్‌పై విమర్శలు గుప్పించారు. పీసీబీ చేసిన ఫిర్యాదు అర్థం లేనిదని, ఎందుకంటే నిబంధనల్లో ఎక్కడా షేక్ హ్యాండ్ తప్పనిసరి అని పేర్కొనలేదు అని గుర్తు చేశారు.

క్రీడల్లో జట్లు మ్యాచుల తర్వాత కరచాలనం చేయని సందర్భాలు ఉన్నాయన్నారు. నిజంగా పీసీబీ ఫిర్యాదు చేసి ఉంటే.. ఐసీసీ తిరస్కరించడం సరైందేనన్నారు. కరచాలనం వివాదంతో పాటు ప్రెస్‌మీట్‌కు హాజరయ్యేందుకు పాక్ నిరాకరించడంపై ప్రశ్నలు లేవనెత్తారు గవాస్కర్. పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు తప్పనిసరి ప్రెస్ కాన్ఫరెన్స్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్‌ను పంపాల్సిన అవసరం లేదని.. వారి సీనియర్ సపోర్ట్ స్టాఫ్‌లోని ఎవరైనా మీడియాతో మాట్లాడి ఉండవచ్చన్నారు. ఈ ఉల్లంఘనకు ఏదైనా చర్య తీసుకుంటారా? లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుందని పేర్కొన్నారు. యూఏఈతో మ్యాచ్ ప్రారంభ మ్యాచ్ ఆలస్యంగా మొదలుకావడంపై గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఒక గంట



మ్యాచ్‌ను ఆలస్యంగా ప్రారంభించడం తప్పని పేర్కొన్నారు. మ్యాచ్ రిఫరీతో పీసీబీకి ఏవైనా ఫిర్యాదులు ఉంటే.. భారత్ చేతిలో ఓడిపోయిన తర్వాత ఆ సమస్యను లేవనెత్తడానికి వారికి రెండు పూర్తి రోజులు సమయం ఉంటుందని.. కానీ టాస్ వేసే ముందు వరకు మైదానంలోకి రాకుండా మొత్తం మ్యాచ్‌ను వారు తాకట్టు పెట్టారని స్పోర్ట్స్ కాలమ్‌లో విమర్శించారు. క్రికెట్ చట్టాల్లో ఎక్కడా మ్యాచ్ రిఫరీ క్షమాపణ చెప్పాలని పేర్కొనలేదని గవాస్కర్ గుర్తు చేశారు. మ్యాచ్ ప్రారంభం ఆలస్యం కావడానికి ఎలాంటి కారణం లేదని.. ఐసీసీ క్షమాపణ చెప్పలేదని స్పష్టంగా చెప్పిందన్నారు.




# సాయి పల్లవికి తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం

నటి సాయి పల్లవికి 'కలైమామణి' పురస్కారం
2021 సంవత్సరానికి గాను ప్రకటించిన తమిళనాడు ప్రభుత్వం
సంగీత దర్శకుడు అనిరుధ్‌కు కూడా దక్కిన గౌరవం

టాకీస్: ప్రముఖ నటి సాయి పల్లవి తన కెరీర్‌లో మరో ముఖ్యమైన మైలురాయిని అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కలైమామణి' పురస్కారానికి ఆమె ఎంపికయ్యారు. కళారంగంలో ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం తాజాగా 2021, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన కలైమామణి పురస్కారాల విజేతలను ప్రకటించింది. ఇందులో భాగంగా, 2021 సంవత్సరానికి గాను నటి సాయి పల్లవికి ఈ అవార్డు లభించింది. ఆమెతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ (2023), దర్శకులు ఎస్.జె. సూర్య, లింగుసామి, నటులు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి వారు కూడా ఈ జాబితాలో ఉన్నారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ కళా రంగాల్లో విశేషమైన కృషి చేసిన వారిని గౌరవించేందుకు తమిళ నాడు ప్రభుత్వం ఏటా ఈ పురస్కారాన్ని అందిస్తుంది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటిగా దీనికి పేరుంది. ఈ అవార్డు కింద విజేతలకు మూడు సవర్ల బంగారు పతకంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. త్వరలోనే జరగనున్న ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేతుల మీదుగా విజేతలకు ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

## నేడు పవన్ ఓజీ విడుదల

### మిరాయ్ థియేటర్లలో ఓజీ సందడి

టాకీస్: పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.




## నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

### తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు



టాకీస్: ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.



## సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

### శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

టాకీస్: ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




## డోంట్ కేర్ అంటూ ఫ్యాషన్ వీక్‌లో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ సందడి..

టాకీస్: కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్. ఓ వైపు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఈ సుందరి మరోవైపు మనీలాండరింగ్ కేసుతో నిత్యం వార్తల్లో నిలుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మనీలాండరింగ్ కేసులో తనపై దాఖలైన ఎఫ్ఐఆర్, ఈడీ ఛార్జిషిట్‌ను రద్దు చేయాలని కోరుతూ జాక్వెలిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. అంతేకాదు జాక్వెలిన్ క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే వివాదాల సంగతి ఎలా ఉన్నా ప్రొఫెషనల్ కమిట్ మెంట్స్ విషయంలో మాత్రం తగ్గేదేలే అంటోంది జాక్వెలిన్ ఫెర్నాండేజ్. తన ఫాలోవర్లు, అభిమానుల కోసం ఈ భామ లండన్ ఫ్యాషన్ వీక్‌లో సందడి చేసింది. లాంగ్ ప్రింటెడ్ బ్లేజర్‌లో మెరిసిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చింది. లండన్ ఫ్యాషన్ వీక్ షోకు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచిన జాక్వెలిన్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. కాగా జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందని కూడా ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందని.. ఫీ మేల్ సెంట్రిక్ సినిమాగా ఈ ప్రాజెక్టు ఉండబోతుందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏదైనా స్పష్టత వస్తుందేమో చూడాలి మరి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.